క్లుప్తంగా

ఆర్థిక సాయం



చెక్కు అందచేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్ టౌన్: విద్యుదాఘాతంతో మృతి చెందిన బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆర్థిక సాయం అందచేశారు. సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మృతుల కుంటుంబాలకు చెక్కుల పంపిణీ చేశారు. శాంతినగర్‌కు చెందిన ముల్తానీ భాష, అబ్దుల్ అజీజ్ కుటుంబ సభ్యులకు రూ. 5లక్షల చొప్పున ఎమ్మెల్యే అందచేశారు. పశు యజమానులకు కూడా చెక్కులను పంపిణీ చేశారు. మామిడి గ్రామానికి చెందిన మచుకూరి ముఖ్తార్‌కు, మన్నాపూర్‌కు చెందిన షకీల్‌కు, ముంగి ఎల్లమ్మకు, ధనసిరి ఫకీర్ మక్బూల్‌కు, మల్‌చెల్మకు చెందిన చాంద్ పాషకు రూ. 40 వేల చొప్పున చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పార్టీ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో అధికారులు, మన్నాపూర్ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమా చెక్కుల అందజేత



చెక్కు అందజేస్తున్న కుమార్‌గౌడ్

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి, అనంతారం, దోమడుగు, వీరారెడ్డిపల్లిలో ఇటీవల మృతి చెందిన రైతులకు మంజూరైన రైతు బీమా చెక్కులను సోమవారం జెడ్పీటీసీ సభ్యుడు కుమార్‌గౌడ్ మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతు బీమా పథకం ద్వారా మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులను ఆయన సూచించారు.

పంట నష్ట పరిహారం మంజూరు చేయాలి



మునిపల్లి(అందోల్): మాట్లాడుతున్న పృథ్వీరాజ్

మునిపల్లి(అందోల్): ఇటీవల పడిన వడగళ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం మంజూరు చేయాలని మంజీర రైతు సమైఖ్య జిల్లా అధ్యక్షుడు పృథ్వీరాజ్ సంబంధిత అధికారులను కోరారు. సోమవారం మల్లారెడ్డిపేటలో రైతులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. 33 శాతం దెబ్బతిన్న పంటలకే ప్రభుత్వం నష్టపరిహారం మంజూరు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు దానయ్య, లక్ష్మయ్య, సంజీవులు, నర్సింలు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతమే లక్ష్యం



పార్టీ కార్యకర్తలతో మద్ది వీరారెడ్డి తదితరులు

జిన్నారం(పటాన్‌చెరు): కాంగ్రెస్‌ను గ్రామాల్లో బలోపేతం చేయడమే లక్ష్యమని గుమ్మడిదల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మద్ది వీరారెడ్డి అన్నారు. కానుకుంట గ్రామంలో పార్టీ కార్యకర్తల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అంజోద్‌ఖాన్, శంకర్, శ్రీశైలం, కృష్ణారెడ్డి, గణేశ్, ప్రసాద్, అవినాష్‌రెడ్డి పాల్గొన్నారు.

కుక్కల దాడిలో లేగదూడ మృతి



కుక్కుల దాడిలో మృతి చెందిన లేగదూడ

మునిపల్లి(అందోల్): వీధి కుక్కలు దాడి చేయడంతో లేగదూడ మృతి చెందిన సంఘటన కల్లపల్లి బేల్లూర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం..లేగదూడ పశువుల వెంట మేత మేయడానికి వెళ్తుండగా వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయి. ఇష్టమొచ్చినట్లు ఎక్కడపడితే అక్కడ కొరికాయి. దీంతో లేగ దూడ అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. పశుకాపరి రాములు తనను ఆదుకోవాలన్నారు.

ప్రజల దీవెనలతోనే అభివృద్ధి

పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



జిన్నారం(పటాన్‌చెరు): గడ్డపోతారంలో ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న నాయకులు

జిన్నారం(పటాన్‌చెరు): ప్రజల దీవెనలతోనే నియోజకవర్గంలోని గ్రామాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశామన్నారు. రానున్న రోజుల్లో మరింత శ్రద్ధతో పనిచేస్తానని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి చెప్పారు. బీఆర్‌ఎస్ జిన్నారం మండల ఆత్మీయ సమ్మేళనాన్ని సోమవారం గడ్డపోతారంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పార్టీనాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. భారీ బైక్ ర్యాలీ చేపట్టి జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. బీఆర్‌ఎస్‌కి పార్టీ నాయకులు, కార్యకర్తలే బలం, బలగమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

గుమ్మడిదల నుంచి కానుకుంట వరకూ నూతనంగా నిర్మించనున్న డబుల్‌రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఎన్నో ఏళ్లుగా రోడ్డు సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నామని, ఇందుకు సంబంధించిన పనులను నాణ్యతగా చేపట్టాలని ఆయన అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రవీణ, జెడ్పీటీసీ సభ్యుడు కుమార్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పూజలతో మానసిక ప్రశాంతత

పటాన్‌చెరు: పూజలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని జయలక్ష్మి నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ కట్టమైసమ్మ దేవాలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పీఎస్ఆర్ కాలనీలో వెంకటేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు మండలం కర్దనూరులో ఏర్పాటుచేసిన శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి, బీరప్ప స్వామి అమ్మవార్ల కల్యాణానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఉప సర్పంచ్ కుమార్, గోల్కొండ లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి



రామచంద్రాపురం(పటాన్‌చెరు): పూజలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేడ్కర్‌కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రార్థన మందిరాలు, ఆలయాల నిర్మాణాలకు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లలితసోమిరెడ్డి, కౌన్సిలర్ జ్యోతి, మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ మాల్లారెడ్డి, మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, నాయకులు శ్రీకాంత్ రెడ్డిలు పాల్గొన్నారు.

ఒకటో తేదీనే వేతనాలు చెల్లించాలి

టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచందర్



టీపీటీఎఫ్ కార్యాలయంలో సమావేశమైన ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు

కొండాపూర్(సంగారెడ్డి): ఉపాధ్యాయ, ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలు చెల్లించాలని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి రాంచందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సంగారెడ్డిలోని టీపీటీఎఫ్ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఫిబ్రవరికి 10న, మార్చిలో13వ తేదీన వేతనాలు అందాయన్నారు. ఉద్యోగులకు 1వ తేదీనే వేతనాలు పొందడం వారి హక్కు అని గుర్తు చేశారు. ప్రతీ నెల వేతనాలు సక్రమంగా విడుదల చేయకపోవడంతో వారు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల పెళ్లిళ్లకు, చదువులకు, ఇంటి నిర్మాణానికి, ఇతర అవసరాలకు ప్రావిడెంట్ ఫండ్, జీవిత బీమాలో దరఖాస్తు చేసుకుంటే, ఎప్పుడు కూడా బిల్లుల మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సత్వరమే వేతనాల చెల్లింపులు జరగాలని రాంచెందర్ అధికారులను కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుభాష్ బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు నాసర్‌పటేల్, విజయ్‌భాస్కర్, కార్యదర్శి అశోక్ కుమార్, సోషల్ మీడియా సభ్యులు పుండరీకం, పుల్కల్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, మునిపల్లి ప్రధాన కార్యదర్శి గోపాల్, సంగారెడ్డి, ఆనందం, సామెల్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన



కోదండరామాలయంలో ప్రతిష్ఠించిన ఆంజనేయస్వామి విగ్రహం

జహీరాబాద్ టౌన్: మధునగర్ శ్రీవెంకటేశ్వర కోదండ రామాలయ పునర్‌నిర్మాణ పనులతో పాటు సోమవారం ఆలయ ప్రాంగణంలో భారీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.

దశాబ్దాల క్రితం కొంత మంది భక్తులు మూడున్నర ఎకరాల విస్తీర్ణంలో శ్రీవెంకటేశ్వర కోదండ రామాలయాన్ని నిర్మించారు. ఆలయానికి సంబంధించిన స్థలాలు కబ్జాకు గురవుతున్నా మరోవైపు ఆదరణ కోల్పోయిన ఆలయానికి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కొంత మంది దాతలు ముందుకు వచ్చారు. వారి సొంత నిధులు వెచ్చించి పెద్ద ఎత్తున ఆలయ పునర్‌నిర్మాణ పనులు చేపడుతున్నారు. నూతనంగా శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీగణపతి ఆలయం, యాగశాల, గాలిగోపురం, అంతర్గత రోడ్లు తదితర అభివృద్ధి పనులను ప్రారంభించారు. ముఖద్వారం వద్ద శ్రీ ఆంజనేయస్వామి నిలువెత్తు విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. దాతలు ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

మల్లన్న స్వామి ఆలయానికి విరాళం



శ్రీకాంత్ గౌడ్‌ను సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు

పటాన్‌చెరు టౌన్: ఇస్నాపూర్‌లో శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి జాతరకు ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్ రూ.లక్ష విరాళం అందజేశారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శ్రీకాంత్ గౌడ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం, మల్లేశ్, నాగరాజు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప స్వామి కల్యాణం

పటాన్‌చెరు టౌన్: లక్డారం గ్రామంలోని శ్రీ బీరప్ప స్వామి కల్యాణానికి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు శ్రీకాంత్ గౌడ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కావలి వీరేశం, ఉపాధ్యక్షుడు సాయి కుమార్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు జోగు ధన్‌రాజ్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ రాజుగోపాల్ యాదవ్, ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు ఒంటి పూట బడులు

నారాయణఖేడ్: ఖేడ్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఈ నెల 20 నుంచి ప్రారంభమైన ఒంటిపూట బడులు జూన్ 1 వరకూ కొనసాగుతాయని ప్రాజెక్టు సీడీపీఓ సుజాత తెలిపారు. ఉదయం 8.30గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకూ అంగన్‌వాడీ కేంద్రాలు ఉంటాయని పేర్కొన్నారు. మధ్యాహ్నం 12గంటల లోపు లబ్ధిదారులకు భోజనం, ప్రీస్కూల్ వంటివి ముగించాలని టీచర్లకు ఆమె సూచించారు

యువకుడికి సన్మానం



విద్యార్థుల సమక్షంలో సన్మానం

జిన్నారం(పటాన్‌చెరు): దోమడుగు గ్రామానికి చెందిన పవన్‌కుమార్ ఇటీవల ఆర్మీలో చేరిన సందర్భంగా సోమవారం ఎంపీటీసీ సభ్యుడు గోవర్ధన్‌గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణకు విద్యార్థులు భాగమైన ఆర్మీలో చేరడం సంతోషంగా ఉందన్నారు.

ప్రారంభమైన హరినామ సప్తాహం

నారాయణఖేడ్: ఖేడ్ శ్రీరామ మందిరంలో సోమవారం అఖండ హరినామ సప్తాహం ప్రారంభమైంది. ఈ సందర్భంగా భజన, హరిపారాయణ్, కీర్తన, హరిజాగరణ, కాకడ హారతి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండోరోజు సామూహిక అభిషేకాలు, శేష వాహనసేవ, ప్రసాద వితరణ చేపట్టారు.

నేడు దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

జహీరాబాద్ టౌన్: మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుచేసుకున్న మొగుడంపల్లిలోని గుడ్‌పల్లి, ఇప్పెపల్లి, మొగుడంపల్లి, ఔరంగ్‌నగర్ లబ్ధిదారులకు మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మహేశ్ తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారని దరఖాస్తుదారులు హాజరుకావాలని ఆయన కోరారు. మండలంలోని మిగిలిన గ్రామాల వారికీ 29న నిర్వహిస్తారని ఎంపీడీఓ తెలిపారు.

మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నర్సాపూర్: స్టూడెంట్ ఫర్ డెవలప్‌మెంట్(ఎస్ఎఫ్‌డీ) జాతీయ మహాసభ ఏప్రిల్ 1న మెదక్‌లో ఏర్పాటు చేశామనిపట్టణ కన్వీనర్ సుజిత్‌రెడ్డి చెప్పారు. మహాసభ వాల్‌పోస్టర్‌ను సోమవారం నర్సాపూర్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సుజిత్ రెడ్డి, ఇతర ప్రతినిధులు రాహుల్‌గౌడ్, అక్షయ్‌గౌడ్ పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ ధర్నాను విజయవంతం చేయండి

చిన్నశంకరంపేట(మెదక్): టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సమస్యలపై ఈ నెల 28న హైదరాబాద్‌లోని ఇందిర పార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని టీపీటీఎప్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రమేశ్, వేణుగోపాలచారి కోరారు.

విద్యుత్ శాఖ అధికారుల తీరుపై సభ్యుల అసహనం



న్యాల్‌కల్ సర్వసభ్య సమావేశంలో ఏఈని నిలదీస్తున్న సభ్యుడు

న్యాల్‌కల్(జహీరాబాద్): విద్యుత్ సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఎన్ని మార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల అధ్యక్షురాలు అంజమ్మ అధ్యక్షతన ఎంపీపీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కొద్ది పాటి గాలొచ్చినా, వానొచ్చినా విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని మామిడ్గి ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మి, కల్బెమల్, మెటల్‌కుంట సర్పంచ్‌లు మైపాల్, పీటర్ రాజు సభ దృష్టికి తీసుకొచ్చారు. తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సాధ్యమైనంత వరకు సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఏఈ అశ్విని సమాధానమిచ్చారు. ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచాలని ఏపీఓ రంగారావు పేర్కొన్నారు. సర్పంచ్ పీటర్‌రాజు చేపట్టిన పనులకు బిల్లులు రాకపోవడంతోనే కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ సాబేర్ హుస్సేన్ మాట్లాడుతూ హుస్సేన్ నగర్, శంశల్లాపూర్, కల్బెమల్ తదితర గ్రామాలకు మిషన్ భగీరథ నీరు సక్రమంగా విడుదల కావడం లేదన్నారు. ఏఓ లావణ్య మాట్లాడుతూ రైతులు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి డబ్బులను పొందేందుకు కేవైసీ తప్పకుండా చేయించుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీపీ ఉపాధ్యక్షుడు గౌసోద్దీన్, ఎంపీడీఓ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాలతో ఆధ్యాత్మిక శోభ




మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్

బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్

పటాన్‌చెరు టౌన్: దేవాలయాల నిర్మాణంతో గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ చోటు చేసుకుంటుందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. చిట్కుల్ గ్రామ పంచాయతీ సన ఫేజ్-2 శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి రూ.6,50,000లు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు నీలం మధును ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...గ్రామాల్లో మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టి, ప్రజలకు అందుబాటులో ఉండేలా స్వామివారిని ఆశీర్వదించాలని కోరానన్నారు. రానున్న కాలంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సునీల్, రామచంద్రారెడ్డి, నరేందర్ రెడ్డి, శివారెడ్డి, రాజప్ప, వీరభద్ర పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం..!



ఎస్‌కే ఫంక్షన్ హాల్‌పై వేలాడుతున్న కరెంట్ తీగలు

పట్టించుకోని అధికారులు

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ పట్టణంలోని అల్లీపూర్‌లో వేలాడుతున్న కరెంటు తీగలతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అల్లీపూర్ రైల్వే పట్టాల పక్కన ఉన్న కాలనీలో కరెంట్ తీగలు కిందకు వేలాడుతున్నాయి. ఈ విషయాన్ని స్థానిక విద్యుత్‌శాఖ అధికారులు పట్టించుకోక పోవడంతో అవి కొన్ని ఇళ్ల రేకులకు తగులుతున్నాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయం..భయంతో కాలనీ వాసులు కాలం వెళ్లదీస్తున్నారు. ఎస్‌కే ఫంక్షన్‌హాల్ వద్ద కరెంటు తీగలు రేకులకు తాకుతున్నాయి. దీంతో గాలొచ్చినా, వానొచ్చినా ఈ తీగలు రేకులకు తాకి కరెంట్ సరఫరా అయ్యే అవకాశం లేకపోలేదు. శుభకార్యాలు జరిగినప్పుడు ఈ ఫంక్షన్‌హాల్లో రద్దీ ఎక్కువగా ఉంటుంది. ప్రమాదం జరగక ముందే వేలాడుతున్న తీగలను ట్రాన్స్‌కో అధికారులు సరిచేయాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు మధ్యలో బోర్డులు

ఇబ్బందుల్లో జనం



రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా బోర్డులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రేడియల్ రోడ్డుపై నిత్యం ఏదో ఒక చిన్నపాటి ప్రమాదం జరుగుతూనే ఉంది. వాటిని నియంత్రించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటున్నప్పటికీ మున్సిపల్ అధికారుల్లో చలనం లేదు. తెల్లాపూర్ అలియాన్స్ చౌరస్తా నుంచి ఉస్మాన్‌నగర్ వెళ్లే రేడియల్ రోడ్డు మధ్యలో డివైడర్‌ను నిర్మించలేదు. దీంతో రోడ్డు పక్కన ఉండే దుకాణదారులు దర్జాగా వారి దుకాణాలకు సంబంధించిన బోర్డులను పెడుతున్నారు. రోడ్డు మధ్యలో బోర్డుల కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం ప్రారంభం



ఎన్ఎస్ఎస్‌లో బేగంపేట మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు

నర్సాపూర్ రూరల్: మండలంలోని అహ్మద్ నగర్‌లో హైదరాబాద్ బేగంపేటకు చెందిన మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ శిబిరం ఈనెల 31 వరకు కొనసాగుతుందని శిబిరం నరేష్ కుమార్ తెలిపారు. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఎన్ఎస్ఎస్ ప్రాధాన్యతను, స్వచ్ఛభారత్, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈనెల 31 వరకు ప్రతిరోజు ఓ కార్యక్రమాన్ని తీసుకొని ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని కొనసాగిస్తామని తెలిపారు. సర్పంచ్ లలిత, ఉపసర్పంచ్ మమత, నాయకులు మాధవరెడ్డి రాజేందర్‌రెడ్డి, రాజేందర్, నవీన్, రాజిరెడ్డి, మధుకర్‌రెడ్డి, పాఠశాల హెచ్ఎం రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కక్షపూరిత రాజకీయాలు మానుకోవాలి



సత్యాగ్రహ దీక్షలో మాట్లాడుతున్న గిరిధర్ రెడ్డి

సంగారెడ్డి మున్సిపాలిటీ: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, కక్షపూరిత రాజకీయాలు చేస్తుందని, అలాంటివి మానుకోవాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, కార్యక్రమ ఇన్‌చార్జ్ గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీపై పెడుతున్న కేసులు, అసత్య ఆరోపణలపై సోమవారం సంగారెడ్డిలో రెండో రోజు సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌ను రాజకీయంగా దెబ్బతీసేందుకు బీజేపీ కుట్ర పన్నుతుందన్నారు. రాబోయే రోజుల్లో బీజేపీకి ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. టీపీసీసీ రాష్ట్ర నాయకులు తూపాజీ అనంత కిషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, నాయకులు జూలకంటి ఆంజనేయులు, కాంగ్రెస్ కౌన్సిలర్లు, సంగారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు బుచ్చి రాములు పాల్గొన్నారు.

'పది' పరీక్షల ఏర్పాట్ల పరిశీలన



ప్రత్యేక తరగతులను పరిశీలిస్తున్న ఎంఈఓ బుచ్చానాయక్

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలో వచ్చేనెల 3 నుంచి నిర్వహించే పదో తరగతి పరీక్షలకు కోసం చేస్తున్న ఏర్పాట్లను మండల ఇన్‌చార్జ్ ఎంఈఓ బుచ్చానాయక్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో కౌడిపల్లి ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలతోపాటు ముట్రాజ్‌పల్లిలో పదో తరగతి పరీక్ష కేంద్రాలు ఉన్నాయన్నారు. మూడు పరీక్ష కేంద్రాల్లో మండలంలోని పది ఉన్నత పాఠశాలలు, 3 గురుకుల పాఠశాలలకు చెందిన 605 మంది విద్యార్థులు వార్షిక పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు రాధకృష్ణ, శేషగిరిరావు, శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్ జగన్ తదితరులు పాల్గొన్నారు.